హైదరాబాద్ వార్త

శరవేగంగా అంబర్‌పేట్ ఫ్లైఓవర్ పనులు

40రోజులపాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు

జనవరి 30నుంచి మార్చి 10వరకు ఆంక్ష

హైదరాబాద్, జనవరి 30,(ప్రభాతవార్త: ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు చేపట్టిన అంబర్‌పేట్ ఫ్లైఓర్ నిర్మాణ పనులను ప్రభుత్వం వేగవంతం చేసింది. పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు గానూ పనులు జరుగుతున్న మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. గాంధీ విగ్రహం నుంచి అంబర్‌పేట్ టీ జంక్షన్ రోడ్డును సోమవారం నుంచి మార్చి 10వరకు మూసివేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆరూట్‌లో వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఇక గాంధీ విగ్రహం నుంచి 6నంబర్ బస్టాప్ వరకు వెళ్లే మార్గంలో ఒకవైపు మాత్రమే వాహనాలను అనుమతించనున్నట్లు ప్రకటించారు. ఉప్పల్ వైపు నుంచి ఛేనంబర్ బస్టాప్ మీదుగా ఛాదర్‌ఘాట్ వెళ్లే భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు హబ్సిగూడ క్రాస్ రోడ్స్ నుంచి తార్నాక, ఉస్మానియా వర్సిటీ, ఆడిక్‌మెట్ ఫ్లైఓవర్, విద్యానగర్ ఫీవర్ ఆసుపత్రి, బర్కత్‌పురా, నింబోలిఅడ్డా వైపునకు మళ్లించనున్నారు. ఇక ఇదే మార్గంలో వెళ్లే సిటీబస్సులు, సాధారణ వాహనాలను గాంధీ విగ్రహం నుంచి ప్రేమ్ సదన్ బాయ్స్ హాస్టల్, సిపిఎల్ అంబర్‌పేట్ గేట్, ఆలీకేఫ్ క్రాస్ రోడ్స్, ఛేనంబర్ బస్టాప్, గోల్నాక నింబోలి అడ్డామీదుగా చాదర్‌ఘాట్ వైపు పంపనున్నారు. ఛేనంబర్ బస్టాప్ వైపు నుంచి ఉప్పల్ వైపువెళ్లే అన్ని వాహనాలను ఛాదర్‌ఘాట్‌వైపు నుంచి అనుమతించనున్నారు.

☛ మురిపించి ముంచేస్తోంది..

కరోనా సంక్షోభం తర్వాత సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగావకాశాలు ఘననీయంగా పెరిగాయి. గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది ఐటి ఉద్యోగాలను ఆఫర్ చేయగా మన నగరానికి సైతం పెద్దపీట వేశాయి. వీటితోపాటు వివిధ ఐటి కంపెనీలు వర్క్‌ఫ్రమ్‌హోమ్, హైబ్రీడ్ విధానాలలో ఉద్యోగాలు కల్పించాయి. కంప్యూటింగ్, కాంటాక్ట్‌లెస్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా ప్రాసెసింగ్ వంటి విభాగాల్లో నిన్నమొన్నటి వరకు నియామకాలు జోరుగా కొనసాగాయి. ఎడ్యుటెక్, లాజెస్టిక్, సరఫరా వ్యవస్థ నిర్వహణ, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సేవల రంగంలో అనూహ్యంగా ఉద్యోగాలు లభించగా కరోనా కారణంగా కాస్త మందగించిన ఏవియేషన్, టూరిజం, హాస్పిటాలిటీ వంటి రంగాలు సైతం గత ఆరు నెలలుగా ఊపందుకున్నాయి. పెద్దపెద్ద కంపెనీలు టాలెంట్ హంట్ పేరిట నగరంలోని పేరుపొందిన కాలేజీల్లో రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించాయి. నాలెడ్జ్‌తోపాటు ప్రతిభ ఉన్నవారికి పది నుంచి 20లక్షల వరకు ప్యాకేజీలను ఆఫర్ చేశాయి. చిన్న కంపెనీలు సైతం మూడున్నర లక్షల నుంచి పదిలక్షల వరకు ప్యాకేజీలు ఇచ్చాయి. కరోనా సంక్షోభాన్నే తట్టుకొని నిలిచిన ఐటీ రంగానికి ఇక తిరుగులేదు అనుకుంటున్న తరుణంలోనే ప్రపంచవ్యాప్తంగా మొదలైన ఆర్థిక మాంద్యం ఐటి రంగాన్ని అతలాకుతలం చేస్తోంది. గత ఏడాది చివరిలోనే మొదలైన సంక్షోభం ప్రస్తుతం తారాస్థాయికి చేరింది.

చెదురుతున్న డాలర్ డ్రీమ్స్..
వెనుదిరుగుతున్న తెలుగు టెక్కీలు

➦ లేఆఫ్‌ల రాగమందుకున్న ఐటి కంపెనీలు

➦ నగర ఐటీరంగ భవిష్యత్తూ అగమ్యగోచరం

సైబరాబాద్ ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా ఐటి రంగంలో హైదరాబాద్ నగరానికి ప్రత్యేక గుర్తింపు ఉందంటే ప్రపంచ దిగ్గజ కంపెనీలన్నీ ఇక్కడ కొలువై ఉన్నందునే.. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమేజాన్ లాంటి సంస్థలు అమెరికా ఆవల తమ హెడ్‌ఆఫీస్‌గాని రెండవ అతిపెద్ద కార్యాలయంగాని హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయడమే.. గతంలో మాదాపూర్, గచ్చిబౌలి ఐటి క్యారిడార్లు నగరంలోని ఐటి కంపెనీలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలువగా ప్రస్తుతం నానక్‌రామ్‌గూడ, కోకాపేట్ ప్రాంతాలు సైతం ఐటి హబ్‌లుగా మారాయి. ఒక్క హైదరాబాద్ నగరంలోనే దాదాపు 10వేల ఐటి సంస్థలుండగా వీటిలో దాదాపు ఎనిమిది లక్షల మంది ఐటి ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలోనే అత్యధిక ఐటి ఉద్యోగాలు కల్పించిన నగరంగా హైదరాబాద్ రికార్డు సృష్టించింది. ఇక ఐటిరంగ ఎగుమతుల్లో సైతం నగరం ముందువరుసలో నిలిచింది. గత ఆర్థిక సంవత్సరంలో దేశ ఐటి ఎగుమతుల వృద్ధిరేటు కేవలం 17.2 శాతం ఉండగా తెలంగాణ వృద్ధి రేటు 26.14శాతంగా నమోదై మొత్తం రూ.1,83,569 కోట్లతో దేశంలోనే మొదటి స్థానాన్ని ఆక్రమించింది.

ఐటి రంగంలో ఉద్యోగాలు అంటే ఆకర్షణీయమైన వేతనాలు, విలాసవంతమైన జీవితం, వారానికి రెండు రోజుల విరామం.. ఇదంతా ఐటిరంగ ఎగుమతులు సాఫీగా కొనసాగినంతవరకే. ఏమాత్రం ఆర్థిక మాంద్యం ఆవహించినా పరిస్థితులు తలకిందులై సగటు ఐటి ఉద్యోగి గుండెల్లో గుబులు మొదలవుతుంది. కంపెనీలు పని ఉన్నంతకాలం ఉద్యోగిని కంటికి రెప్పలా కాపాడుకొని క్లిష్ట పరిస్థితులు తలెత్తగానే వారిని అర్థాంతరంగా వదిలించుకుంటాయి.

ప్రస్తుతం హైదరాబాద్ నగర ఐటి రంగంలో సైతం ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

నగరంపైనా పెను ప్రభావం.. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో అనేక రంగాలు, సంస్థలు డిజిటలీకరణబాట పట్టాయి. లాక్‌డౌన్ వల్ల ఇల్లవద్ద ఖాళీగావున్న ప్రజలు యూట్యూబ్‌లో వీడియోలు చూడడం, సామాజిక మాధ్యమాలు వినియోగించడం గణనీయంగా పెరిగింది. మెడిసిన్‌తోపాటు నిత్యావసరాల కొనుగోళ్లకు ఈకామర్స్ సైట్లను, విద్యార్థులు నేర్చుకోవడానికి ఎడ్యూటెక్ సంస్థలను ఆశ్రయించడంతో వాటికి ఉద్యోగుల అవసరం పెరిగింది. ఫలితంగా టెక్ సంస్థలు ఎడాపెడా నియామకాలు జరిపాయి. అవసరమైన నైపుణ్యాలు ఉన్నవారికి అత్యధిక వేతనాలు ఆఫర్ చేశాయి. ఒక సంస్థలో ఉద్యోగిగా ఉంటూనే మరొక సంస్థ ప్రాజెక్టుల్లో పాలుపంచుకున్నా చూసిచూడనట్లు వ్యవహరించాయి. ప్రస్తుతం అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో వ్యయాలు తగ్గించుకునే మార్గాలను టెక్ కంపెనీలు అన్వేషిస్తున్నాయి. కొత్తగావస్తున్న డిజిటలీకరణ ప్రాజెక్టులు తగ్గడం, కోవిడ్ తర్వాత సామాజిక మాధ్యమాల వినియోగం తగ్గడం, ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో టెక్ సంస్థలు తమ వ్యయాలపై ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ప్రాజెక్టులు తగ్గగానే టెక్ కంపెనీలకు సిబ్బంది భారంగా కనబడుతున్న ఫలితంగా గత ఏడాదిలోనే భారీ కోతలకు తెరలేపాయి. గతేడాది నవంబరు నుంచి ప్రపంచవ్యాప్తంగా రెండు లక్షలమంది ఐటి నిపుణులు తమ ఉద్యోగాలు కోల్పోగా వీరిలో 30 నుంచి 40శాతం మంది భారతీయులేనని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. వీరిలోనూ హైదరాబాద్ నగరం నుంచి వెళ్లినవారి సంఖ్యే అధికంగా ఉండే అవకాశముంది. హెచ్‌వన్‌బి, ఎల్‌వన్ వీసాలపై అమెరికాలో ఉద్యోగం చేస్తున్నవారు తమ ఉద్యోగం పోయిన రెండు నెలల్లోనే మరో ఉద్యోగాన్ని వెతుక్కోని పక్షంలో తమ స్వస్థానాలకు తిరిగిరాక తప్పదు. ఇప్పటికే నగరంలో ఐటి రంగం సంక్షోభంలో ఉందంటే అక్కడినుంచి తిరిగివచ్చేవారు ఇక్కడున్నవారికి పోటీగా మారే అవకాశముంది.

టెక్కీల్లో సర్వత్రా జన'వర్రీ'

టెక్ ఇండస్ట్రీలో భారీ లేఆఫ్‌లతో 2023 జనవరి నెల పెను విషాదాన్ని మిగిల్చింది. హెచ్‌వన్‌బి వీసాపై యుఎస్ వెళ్లినవారికి ఉన్న ఉద్యోగంపోయి కొత్త ఉద్యోగం దొరకక ఇరు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐటి నిపుణుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రస్తుత ఐటిరంగ సంక్షోభం కారణంగా ఇక్కడున్నవారు సైతం తీవ్ర మనోవేదనలో ఉన్నారు. ఇది తమ కుటుంబాలపై తీవ్ర పరిణామాలకు తావిస్తుందని వాపోతున్నారు. తమ జాబ్ తొలగించేముందు కంపెనీలు మరింత సమయం ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇటీవల విప్రోసంస్థ విద్యార్థులను క్యాంపస్ రిక్రూట్‌మెంట్లు చేసుకొని శిక్షణ ఇచ్చిన తర్వాత వారిలో నాలుగువందలమందిని తొలగిస్తున్నట్లు ప్రకటించడం వర్తమాన ఐటిరంగ నిపుణులను సైతం మరింత ఆందోళనకు గురిచేసింది. పదిహేనేళ్ల క్రితం వచ్చిన అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం మన నగరాన్ని సైతం అతలాకుతలం చేయగా ప్రస్తుతం అవే ఛాయలు కనిపిస్తుండడంతో సర్వత్రా ఆందోళన మొదలైంది.

పేకాట పేరుతో పీర్జాదిగూడలో అర్ధరాత్రి హంగామా

ప్రజాప్రతినిధులను తప్పించారనే ఆరోపణలు ● మీడియా ప్రతినిధులపై దాడులు

బోడుప్పల్, జనవరి 30 ప్రభాతవార్త: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి ప్రియా కాలనీ చౌరస్తా వద్ద ఆదివారం అర్ధరాత్రి పేకాట పేరుతో హంగామా జరిగింది. పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు పేకాట ఆడుతున్నారని సమాచారం అందటంతో ఎస్ఒటి పోలీసులు దాడి చేశారనే ప్రచారం జరుగడంతో తీవ్ర గందరగోళం జరిగింది. విద్యుత్ సరఫరా నిలిపివేసి అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులపై దాడి చేసి ప్రజాప్రతినిధులను తప్పించారనే ప్రచారం జరిగింది. ఈ విషయంలో డిప్యూటీ మేయర్ శివ కుమార్ స్పందిస్తూ తనకుగాని, ఇతర కార్పొరేటర్లకుగాని పేకాటతో సంబంధంలేదని తెలిపారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేని కొందరు నాయకులు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మీడియా ప్రతినిధులపై దాడిని ఖండిస్తూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ ముందు విలేకరులు ధర్నా నిర్వహించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ పేకాట విషయంలో మేడిపల్లి పోలీసులు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. రూ.1,60,680, రెండు సెల్ ఫోన్లతో పాటు ఒక సెట్ పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. గాంధీనగర్‌కు చెందిన షేక్ నబీ(33), సాయి ప్రియా కాలనీకి చెందిన బోరెల్లి వీరేశం(55), సత్యనారాయణ పురానికి చెందిన పిట్టల కార్తీక్ (28), పర్వతాపూర్‌కు చెందిన ఎంపాల సత్తిరెడ్డి(48)లపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ నరిస్ంగ్‌రావు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలియజేస్తున్న మీడియా ప్రతినిధులు

ప్రాణాలను కాపాడే వైద్యవృత్తి ఎంతో మహోన్నతమైనది

నాంపల్లి, జనవరి 30 ప్రభాతవార్త : తాము ఎన్ని కష్టాలను, సమస్యలను ఎదుర్కొంటున్నా విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం ఫణంగాపెట్టి అనేకవేలమంది ప్రాణాలను కాపాడే వైద్యవృత్తి ఎంతో మహోన్నతమైనదని, రోగుల, వారి కుటుంబాల సుఖ సంతోషాల కోసం తమ జీవితాలనే త్యాగం చేస్తూ సమాజానికి తోడ్పడం అనితరసాధ్యమని, డాక్టర్ వృత్తి పూర్వజన్మ సుకృతమేనని ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ బంగారయ్యశర్మ అన్నారు. బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో వైభవంగా జరిగిన బ్రాహ్మణ వైద్యుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన బ్రాహ్మణ డాక్టర్లు బ్రాహ్మణ సంఘాలు నిర్వహించే ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తప్పక పాల్గొంటూ తమవంతు సహకారమందించాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ఒకప్పుడు వైద్యరంగంలో ఉన్న అన్ని స్పెషాలిటీలలో బ్రాహ్మణ వైద్యులు ఉన్నతస్థానంలో ఉండేవారని, ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోతుండడం శోచనీయమని ఆవేదన వ్యక్తపరిచారు. బ్రాహ్మణులంతా తమ పిల్లలను తప్పకుండా వైద్యవిద్యలో ప్రవేశించే విధంగా కృషిచేయాలని కోరారు. ప్రముఖ యూరాలజిస్టు డా. రాంగోపాల్ వైద్యులమధ్య కోఆర్డినేషన్ తక్కువైపోతోందని, బ్రాహ్మణ వైద్యుల సమ్మేళనం నిర్వహించడం ద్వారా ఆ దూరం తగ్గించే అవకాశముందని, గట్టి తత్సంబంధాలు నెలకొంటాయని నిర్వాహకులను అభినందించారు.

జ్యోతిప్రకాసనంచేసి బ్రాహ్మణ వైద్యుల సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న బంగారయ్యశర్మ, వాణిదేవి, బాలశ్రీనివాస్, దైవజ్ఞశర్మ

భూమి తీసుకుని పరిహారం ఇవ్వట్లేదు

ప్రగతిభవన్ ముందు ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్, జనవరి 30,(ప్రభాత వార్త: ప్రగతిభవన్ ముందు ఓకుటుంబం ఆత్మహత్యాయత్నం కలకలం కృష్టించింది. ఇబ్రహీంపట్నం కు చెందిన ఐలేశ్ అనే వ్యక్తి కుటుంబంతో సహా ఒంటిపై కిరోసిన్ పోసుకుని అదుపులోకి తీసుకున్నారు. తమ భూమిని తీసుకున్న ప్రభుత్వం పరిహారం చెల్లించడం లేదని ఐలేష్ ఆరోపించారు. ఉన్నభూమి పోయి బతుకుదెరువు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పరిహారం ఇచ్చి తమను ఆదుకోవాలని అభ్యర్థించారు.

ప్రతిభావంతులకు జీవనసాఫల్య పురస్కారాలు ప్రదానం

నాంపల్లి, జనవరి 30 ప్రభాతవార్త : విద్యార్థులకు నాణ్యవిద్యను బోధిస్తూ, అహర్నిశలు వారి అభ్యున్నతికి పాటుపడుతూ, అత్యున్నత శిఖరాలను అధిష్టించడానికి తమవంతు నిస్వార్థకృషిచేస్తున్న ప్రతిభావంతులైన అధ్యాపకులు, భారతీయ శాస్త్రీయ, సంప్రదాయ, జానపద కళలను శిష్యులకు నేర్పిస్తూ అత్యుత్తమ కళాకారులుగా తీర్చిదిద్దుతున్న నాట్యగురువులు దేశసంపదేనని ఆచార్య గణేష్ అన్నారు. ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ ఫిల్మ్ అండ్ టీవి పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, భక్తి సాహిత్య సాంస్కృతిక పరిశోధన కేంద్రం సంయుక్త నిర్వహణలో ప్రతిభావంతులైన పలువురు అధ్యాపకులు, నిష్ణాతులైన కళాకారులను జీవనసాఫల్య పురస్కారాలతో ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య గణేష్, విశిష్ట అతిథులు బేగంపేట మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.పద్మావతి, ప్రభుత్వ సిటీకాలేజ్ ప్రిన్సిపాల్ డా. పి.బాలభాస్కర్, ప్రొఫెసర్ ప్రదీప్‌కు మార్ తదితరులతో కలిసి అధ్యాపకులు డా. మాయాదేవి, డా. కె.సంగీత, డా. రాజశ్రీ, డా. వందన, డా. సుష్మాదేవి, డా. నర్మ దాపటేల్, డా. జె.సరిత, డా. కె.శ్యాం సుందర్‌లతోపాటు కళాకారులు డా. రత్నశ్రీ, డా. బి.రాధ, డా. వి.కె.దుర్గ, డా. పద్మ ప్రియ, జంగయ్య గౌడ్, డా. కె.వెంకటాచారి, అశోక్ తదితరులను ఘనంగా సత్కరించి జీవన సాఫల్య పురస్కారాలను ప్రదానం చేశారు.

అసెంబ్లీ సమావేశాలకు భారీ బందోబస్తు

ఖైరతాబాద్, జనవరి 30 ప్రభాతవార్త: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు పటిష్టమైన భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ ఆదేశానుసారం సెంట్రల్ జోన్ డిసిపి నేతృత్వంలో ఫిబ్రవరి 3నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా గట్టి బందోబస్తుకు నిమగ్నమై ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సైఫాబాద్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. గతంలో ప్రతి యేడాది మాదిరిగానే జరిగిన అసెంబ్లీ సమావేశాలకు కట్టుదిట్టమైన బందోబస్తుకు అన్ని విధాలుగా రంగం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. డిసిపి నేతృత్వంలో అసెంబ్లీ ప్రాంగణం, బయట, తదితర ప్రాంతాలలో దాదాపు రెండువేల మంది వరకు, అధికారులు, పోలీసులు, విధులు నిర్వహిస్తారన్నారు. పదిమంది వరకు ఎస్.పి.లు, అడిషనర్ ఎస్.పి.లు, నలభై లోపుగా డి.ఎస్.పిలు, అరవై వరకు సి.ఐ.లు, వంద మంది వరకు ఎస్.ఐ.లు, మరో వంద లోపు హెచ్.సి.లు, మరో ఐదు వందల వరకు పి.సి.లు, వంద వరకు మహిళా కానిస్టే బుళ్లు, దాదాపు 40-45 వరకు ప్లాటూన్ల సిబ్బంది, పోలీసు విభాగాలకు చెందిన వారు విధులు నిర్వహిస్తారని సైఫాబాద్ పోలీసు అధికారులు చెబుతున్నారు. మరికొంతమంది అధనంగా విధులు నిర్వహిస్తారని, టాస్క్‌ఫోర్స్, ఆర్.ఎ.ఎఫ్, సిటీ సెక్యూరిటీ వింగ్, సివిల్ పోలీసులు, హోంగార్డులు, ఎస్.పి.ఒలు, అవసరమైన ప్రాంతాలలో అశ్వికదళాలు, ఎస్.బి, ఇంటెలిజెన్స్ తదితర వంటి వారు అసెంబ్లీ బందోబస్తుకై సమావేశాలు జరిగినంత వరకు విధుల్లో నిమగ్నమై ఉంటారని వారు సూచిస్తున్నారు.

పాండునాయక్ మృతిపై న్యాయ విచారణ జరపాలి

ప్రదర్శనగా వెళ్తున్న వీఎం హోమ్ విద్యార్థులు

ఎల్.బి.నగర్, జనవరి 30 ప్రభాతవార్త: సరూర్‌నగర్‌లోని వియం హోం పాఠశాలలో విద్యార్థి పాండునాయక్ మృతిపై న్యాయ విచారణ చేపట్టాలని పాఠశాల విద్యార్థులు వందలాదిగా రోడ్డెక్కారు. దీంతో కొత్తపేట చౌరస్తాలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సోమవారం ఉదయం ప్రార్థన అనంతరం వియంహోం పాఠశాల నుంచి హుడా కాంప్లెక్స్ మీదుగా కొత్తపేట చౌరస్తాకు విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రదర్శనగా వచ్చారు. తమ సహచర విద్యార్థి మరణించి మూడు రోజులు గడుస్తున్నా కనీసం పాఠశాలలో నివాళులు కూడా అర్పించలేదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలాదిమంది విద్యార్థులు మూకుమ్మడిగా కొత్తపేట చౌరస్తాలో ధర్నాకు దిగడంతో జాతీయ రహదారిపై ఇబ్బందిగా పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం తెలుసుకున్న ఎల్బీనగర్ ఏసిపి శ్రీధర్‌రెడ్డి, సరూర్‌నగర్ ఇన్స్పెక్టర్ సీతారాం పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ విద్యార్థులు పోలీసుల మాటను కూడా భేఖాతర చేస్తూ ఆందోళన కొనసాగించారు. హరినాయక్ పాఠశాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి ఒంటరిగానే వెళ్లినట్లు సిసి కెమెరా ద్వారా స్పష్టం అయ్యిందని, పోస్టుమార్టం నివేదిక వచ్చాక పూర్తి సమాచారం ఇస్తామని పోలీసులు నచ్చ చెప్పారు. పాఠశాల నిర్వాహకుల పట్ల విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మీర్‌పేట్ కార్పొరేషన్ ఇంటి పన్నులపై సమీక్ష చేయిస్తా

సబితా ఇంద్రారెడ్డి



వినతి పత్రం తీసుకుంటున్న మంత్రి సబితారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 30 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంటి పన్నులపై ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ఇంటి పన్నుల సవరణ, చెత్త తరలింపు రిక్షాల వారికి చెల్లించాల్సిన రుసుము, కాలనీలకు సంబంధించిన ఇతర సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడిగా పని చేయడానికి కార్పొరేషన్‌లోని సుమారు 20కి పైగా కాలనీ సంక్షేమ సంఘాల వారు ఏకగ్రీవంగా కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్యను ఏర్పాటు చేసుకున్న నేపథ్యంలో సమాఖ్య ప్రతినిధులు మంత్రి సబితారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు ఆర్థిక భారం అవుతున్న ఇంటి పన్నులను తగ్గించాలని ఆమెను కోరారు. ఈ మేరకు స్పందించిన సబితారెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్‌లో ఇంటి పన్నులపై సమీక్ష ఏర్పాటు చేయిస్తానని హామీనిచ్చారు. అప్పటికప్పుడు ఆమె ఫోన్‌లో కమీషనర్ నాగేశ్వర్‌రావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు వంటేరు నర్సింహారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, సుధాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మల్లారెడ్డి, సత్యనారాయణ, భాస్కర్, చంద్రశేఖర్, లింగారెడ్డి, వెంకటయ్య, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రాణాలతో బయటపడడం అదృష్టం : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

లక్ష్మణ్ గౌడ్ ఇంటిని పరామర్శించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

కంటోన్మెంట్, జనవరి 30 ప్రభాతవార్త: అగ్నిప్రమాదం జరుగుతున్న సయంలో ప్రమాదం నుంచి బయటపడడం అదృష్టమని రాష్ట్ర ఎక్సైజ్,క్రీడలు, యువజన సర్వీస్‌ల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈస్ట్ మారేడ్‌పల్లి శ్రీల హైట్స్ అపార్ట్‌మెంట్‌లోని 7వ అంతస్థు ఫ్లాట్ నెం 272లో నివాసం ఉంటున్న గౌడ సంఘం, గౌడ హాస్టల్ రాష్ట్ర అధ్యక్షుడు, బిఆర్ఎస్ నేత పల్లె లక్ష్మణ్ గౌడ్ ఇంట్లో ఈ నెల 27వ తేదీన షాట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదానికి గురై ఇల్లు పూర్తిగా ధ్వంసమై విలువైన దుస్తులు, ఫర్నీచర్, వస్తువులు, డాక్యుమెంట్లు కాలిబూడిదైయ్యాయి. అగ్ని ప్రమాదంలో లక్ష్మణ్‌గౌడ్, ఆయన సతీమణి ప్రాణాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్ సోమవారం లక్ష్మణ్ గౌడ్ ఇంటిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అగ్నిప్రమాదంలో దాదాపు కోటి రూపాయల ఆస్థినష్టం జరిగిందని లక్ష్మణ్ గౌడ్ మంత్రికి వివరించారు.

విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేదు: కార్పొరేటర్ శ్రీవాణి

ఎల్.బి.నగర్, జనవరి 30 ప్రభాతవార్త:అనాథ విద్యార్థుల ప్రాణాలకు విలువ రక్షణ లేకుండా పోయిందని డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి హరినాయక్ మృతి పట్ల పాఠశాలలోని విద్యార్థులు వందలాదిగా రోడ్డుపైకి వచ్చి ప్రశ్నిస్తే విద్యార్థులను పోలీసులు నిర్బంధించడం పట్ల కార్పొరేటర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి మరణవార్త తెలిసిన వెంటనే పోస్ట్ మాత్రం కూడా పూర్తి కాకుండానే ప్రభుత్వం రూ.5లక్షల చెక్కును తయారు చేసి పెద్దఎత్తున పాఠశాల వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి భయానక పరిస్థితిని సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. రవినాయక్ ఆత్మహత్య ఎందుకు చేసుకున్నాడని అందుకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

కత్తితో బెదిరించి చైన్ లాక్కెళ్లిన డెలివరీ బాయ్

సీసీ కెమెరాల ఆధారంగా అదుపులో నిందితుడు

మెహిదీపట్నం, జనవరి 30, ప్రభాతవార్త : కత్తితో బెదిరించి ఓ మహిళల మెడపై ఉన్నటువంటి చైన్ తెంచుకొని పారిపోయిన సంఘటనలో నిందితున్ని పట్టుకొని రిమాండ్‌కు తరలించారు లంగర్‌హౌస్ పోలీసులు. ఆసీఫ్‌నగర్ పోలీస్ డివిజన్ ఏసీపి శివమారుతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. ఈ నెల 23న లంగరహౌస్ ఓం నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్ మూడవ అంతస్తులో ఒంటిగా ఉన్నటువంటి మహిళను గమనించిన సయ్యద్ హమీద్ ఫేస్ కనిపించకుండ హెల్మట్ పెట్టుకొని పైకి వెళ్లి డోర్ కొట్టాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళ డోర్ తెరిచి ఎవరని అడగడంతో తాను డెలివరీ బాయ్ అని సమాధానం చేప్పాడు. తాము ఎలాంటి బుకింగ్ చేయలేదని మహిళ తెలపడంతో మీరు బుక్ చేస్తేనే ఈ ఐటమ్ తీసుకొచ్చానని మరల సమాధానం చెప్పాడు. తన కుమారుడు ఏమైనా బుక్ చేసి ఉంటాడని కుమారునికి ఫోన్ చేసి అడగడంతో తాను ఎలాంటి బుకింగ్ చేయలేదని సమాధానం చెప్పాడు. ఈ క్రమంలో డెలివరీ బాయ్ మహిళపై కత్తి పెట్టి బెదిరించి 2 తులాల బంగారు చైన్‌ను లాక్కొని పారిపోయాడు. వెంటనే బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితున్ని పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకోవడంతో అతన్ని రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్.డి.ఐ ఎస్.కె. మూజిబ్ యుఆర్ రెహమాన్, ఎస్సై రాఘవేంద్ర స్వామి ఉన్నారు.

కస్తుర్భాగాంధీ బాలిక విద్యాలయాల్లో పనిచేస్తున్న వారి వేతనాలు ప

మురికి నీటి మళ్లింపు కాలువ పనులు పరిశీలించిన కార్పొరేటర్

అధికారులుతో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, జనవరి 30 ప్రభాతవార్త: ప్రజలకు ఎటువంటి అసౌఖర్యం కలగకుండా మురికి నీటి మళ్ళింపు కాలువ నిర్మాణ పనులు కొనసాగుతాయని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ఓల్డ్ అల్వాల్ దోబీఘాట్ సమీపంలో కొనసాగుతున్న పనులను స్థానికులుతో కలిసి కార్పొరేటర్ పరిశీలించడం జరిగింది. ఓల్డ్ అల్వాల్ బస్తీ నుంచి వచ్చే మురికి నీటిని దోబీఘాట్ సమీపంలోని నాలాలో కలుపుతారని శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దశాబ్దాలు కాలంగా ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఇ పవన్ కుమార్ సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం ఎసిపి విజయశ్రీ బిఆర్ఎస్ నేతలు సూర్యకిరణ్ ఉదయ ప్రవీణ్ సతీష్ నర్సింగ్ కవిత అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరెల పంపిణీ

పేద మహిళలకు చీరెలను పంపిణీ చేస్తున్న ఆకుల శ్రీనివాస్

తార్నాక, జనవరి 30 ప్రభాతవార్త: ఆకుల కస్తూరి బాయి సంస్మరణ కార్యక్రమాన్ని సోమవారం తార్నాక లోని శిర్డిసాయినగర్ కాలనీలో కాస్తూరి బాయి కుమారుడు బీజేపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఆకుల నాగభూషణం, బీజేపీ నాయకులు ఆకుల శ్రీనివాస్ పలువురి మహిళలకు చీరెలను పంపిణీ చేశారు. అనంతరం వందలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కస్తూరి బాయి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, మహేష్, ఆకుల శ్రీమాన్, ఆకుల మాధవి, ధన్‌రాజ్ పటేల్, మహేష్ పటేల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సేవ చేస్తూ ఆదర్శంగా నిలవాలి

మాజీ జెడీ లక్ష్మీనారాయణ

ఉపేందర్‌గుప్తాకు అవార్డు అందజేస్తున్న మాజీ జెడీ లక్ష్మీనారాయణ

ఎల్.బి.నగర్, జనవరి 30 ప్రభాతవార్త:నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని సిఐడి విభాగం మాజీ జాయింట్ డైరెక్టర్ వివి.లక్ష్మీనారాయణ సూచించారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్ వారి స్వామీ వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డును వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందజేస్తున్న మొగుళ్లపల్లి ఉపేందర్‌గుప్తాకు మాజీ జాయింట్ డైరెక్టర్ వివి.లక్ష్మీ నారాయణ అందజేశారు. పేద కుటుంబాలకు చెందిన 203మంది జంటలకు ఉచిత వివాహాలు, 2020 మంది పుణ్య స్త్రీలకు సామూహిక సిమంతాలు, గోశాల నిర్వహణ, అనాధ శరణాలయం, వృద్దా ఆశ్రమం, బీద విద్యార్థులకు స్కూల్, కాలేజ్ ఫీజులు కట్టడం, ఉచిత మెగాహెల్త్ క్యాంపులు నిర్వహించడం పట్ల లక్ష్మీనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణది శేషు, సంస్థ చైర్మన్ సత్యవోలు రాంబాబు, కపర్తి ప్రకాష్, చోల్లేటి ఆనంద్, అశోక్ రాముని, సాయిమనోజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం: చెకొలేకర్ శ్రీనివాస్

గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కొమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, చౌకి రవికుమార్

మలక్‌పేట, జనవరి 30 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని టీపీసీసీ ప్రధానకార్యదర్శి, మాజీ కార్పొరేటర్ చెకొలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జూడో యాత్ర విజయవంతంగా ముగియడంతో రాహుల్‌గాంధీకి మద్దతుగా సలీంనగర్లో ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు దేశ ప్రజల నుంచి అనోహ స్పందన లభించిందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాష్, భాస్కర్, మహేష్, యాదిలాల్ పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

బాపూజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పణ,

4వ వార్డు గాంధీ నగర్‌లో జాతిపితకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సాయన్న,

మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి తలసాని, జాతిపిత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కృష్ణమాచారి, చీర శ్రీనివాస్, గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జక్కిరి ప్రభాకర్‌రెడ్డి

దేశ స్వాతంత్రం కోసం మహాత్మగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

భక్తి శ్రద్ధలతో బాపూజీ వర్ధంతి

అల్వాల్.. అల్వాల్‌లో స్వర్గీయ బాపూజీ వర్ధంతిని రాజకీయ పార్టీలు భక్తి శ్రద్ధలుతో నిర్వహించడం జరిగింది. అల్వాల్‌లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి బాపూజీ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. గోల్నాక అల్వా ల్ టిజెఎస్ కార్యాలయం వద్ద నేతలు కార్యకర్తలు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జాతిపిత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్.. దేశ స్వాతంత్రం కోసం మహాత్మగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అడుగు జాడ ల్లో ప్రతి ఒక్కరు నడువాలని కంటోన్మెంట్ నియోజక వర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. గాంధీ వర్ధం తిని పురస్కరించుకొని సోమవారం 4వ వార్డు పికెట్ గాంధీ నగర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ బోర్డు సభ్యులు నళిని కిరణ్, పాండు యాదవ్, మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు నివేధిత, పనస సంతోష్, పిట్ల నాగేశ్, సదానంద్ గౌడ్, ముప్పిడి మధుకర్, దాసరి కర్ణకుమార్, నరి ్సంహ్మ ముదిరాజ్, భాస్కర్ ముదిరాజ్, జోడి బ్రదర్స్, నారాయణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలు చిరస్మరణీయం : జంపనప్రతాప్

బ్రిటీష్ పానిసత్వం నుంచి విముక్తి చేసేందుకు సత్యాగ్రహం, అహింసను పాటించి దేశానికి స్వాతంత్రం సాధించడంలో కీలకపాత్ర పోషించడంలో మహాత్మగాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం బో యిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షబ్బీర్, షిరాజ్, విజయ్, కుమార్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట.. జాతిపిత మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యా దవ్ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి ముందుగా గాంధీజీ విగ్రహం వద్ద పూలు సమర్పించి శ్రద్దాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరే టర్ అత్తెల్లి మల్లిఖార్జునగౌడ్,బిఆర్ఎస్ నాయకులు అత్తెల్లి శినివాస్‌గౌడ్,నాగులు,కిషోర్,మహేష్‌యాదవ్ ఉన్నారు.

గాంధీజీ ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి : కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

బేగంపేట.. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ అన్నారు.సోమవారం మహాత్మా గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా ఎంజీ రోడ్డులోని మహా త్మాగాంధీ విగ్రహం వద్ద ఆమె పూలు సమర్పించి శ్రద్దాం జలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మర్రి పురురవారెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆకుల ప్రతాప్ పాల్గొన్నారు.

గాంధీ బోధించిన అహింసా మార్గాన్ని ఆచరించాలి

సైఫాబాద్.. జాతిపిత మహాత్మాగాంధీ బోధనలను, మార్గాలను ఆచరించినప్పుడే దేశంలో శాంతి, సామరస్యం నెలకోంటుందని లోక్‌దళ్ పార్టీ జాతీయ కార్యదర్శి పి.వెంకటరాజేశ్వర్‌రావు స్పష్టం చేశారు. గాంధీ బోధనలను, మార్గాలను ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడారు. గాంధీ ప్రపంచానికే గోప్ప ఆదర్శమని, ఆయన బోధనలు, మార్గాలను ప్రపంచం అచరిస్తున్నదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేష్, స్వామి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చంపాపేటలో జాతిపితకు ఘన నివాళి

సైదాబాద్.. గడ్డిఅన్నారం వ్యవసాయ మారె ్కట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, చంపాపేట డివిజన్ భారాస మాజీ అధ్యక్షుడు చీర శ్రీనివాస్‌ల ఆధ్వ ర్యంలో కర్మన్‌ఘాట్, చంపాపేటలో మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జాతిపిత విగ్రహా నికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెంటయ్యగౌడ్, మల్లేష్‌గౌడ్, యాదిరెడ్డి, కొండ యాదగిరి, గోపాల్ ముదిరాజ్, అనసూయగౌడ్, రమాదేవి, ఉషరాణి, ప్రభాకర్, జగదీష్ పాల్గొన్నారు.

జాతిపిత అడుగు జాడల్లో నడవాలి: బిఆర్ఎస్

సైదాబాద్.. చంపాపేట డివిజన్ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డి, ఓరుగంటి వెంకటేష ంగౌడ్‌లు జాతిపిత విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముదుపు రాజిరెడ్డి, శాగ రోజారెడ్డి, ఉమా మహేశ్వర్, అంజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, వసంతరెడ్డి, రాధిక, లక్ష్మి, నాగమణి, ఈశ్వర్, కొత్తపేట ప్రభాకర్, జంగయ్య, బొంబాయి, నిషికాంత్, గౌతం, గౌర శ్రీపివాస్, తిరుపతిరెడ్డి, కట్ట వెంకటేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి

ఎల్.బి.నగర్.. జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా నాగోల్ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి టీపీసీసీ ప్రతినిధి, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి, గజ్జి భాస్కర్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు సత్యనారాయ ణ, లింగాల కిషోర్‌గౌడ్, శశిధర్‌రెడ్డి, భద్రునాయక్, చందునాయక్, సతీష్‌రెడ్డి, లాలయ్యగౌడ్, స్వామి, విటల్, శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో.. మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా ఒల్డ్‌మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ ఓబిసి వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, మదన్‌బాబు, అబ్దుల్ రహమాన్, గుట్ట వెంకటేష్, చంద్రశేఖర్, అనిల్‌కుమార్, ప్రకాష్‌బాబు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ఘనంగా మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు

ఉప్పల్.. జాతిపిత మహత్మాగాంధీ వర్ధంతి వేడుకలు సోమవారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతా ల్లో ఘనంగా నిర్వహించారు. చిలుకానగర్‌లో పవన్‌కు మార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గాంధీ వర్ధంతి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అహింసావాదంతో బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నేతలు దాసరి కృష్ణ, వంజరి సంతోష్, గణేష్‌నాయక్, షబ్బీర్ అలీ, సాయిబాబా, నరేష్, శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, గౌతమ్, శ్రీపాల్, చందు, ప్రవీణ్, శ్రీహరి పాల్గొన్నారు.

వైభవంగా పిలిదర్గా ఉత్సవాలు

బోరబండలోని వెంకటక్వాజా పిలిదర్గా ఊరేగింపు దృశ్యం

యూసుఫ్‌గూడ, జనవరి 30, ప్రభాతవార్త : బోరబండలోని క్వాజా వెంకటదాసీదర్గా(పిలిదర్గా) 36వ వార్షికోత్స వ వేడుకలు రెండు రోజుల పాటు సైట్ 3కాలనీలో ఘనంగా జరిగాయి. ప్రతిఏటా శివరాత్రికి 20రోజుల ముందు ఆరాధన ఉత్స వాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈవేడుకలకు నగర నలుమూలలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఈఉత్స వంలో ప్రార్థనలు నిర్వహిస్తారు. రెండురోజుల పాటు జరిగిన ఈఉత్స వాలను భక్తులకు అన్ని విధాల సౌకర్యంగా ఉండేలా ఏర్పా ట్లను ట్రస్ట్ చైర్మన్ ఈ శ్రీనివాస్ గౌడ్ చిస్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం వేడుకలు ముగింపు సందర్భంగా ఉదయం 6గంటల నుంచే తిరావత్ఏ కురా న్ పేరిట పవిత్ర కురాన్ గ్రంధవకనం 10గంటలకు ఖత మ్ఏఖురాన్ ప్రార్థనలు ఫాతేహా కార్యక్రమాలు నిర్వహిం చారు. మధ్యాహ్నం ప్రసాద వితరణ అందజేశారు.

పాతబస్తీలో కంటి వెలుగు

కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న ఎస్‌పిఓహెచ్ డాక్టర్ మల్లీశ్వరీ, వస్త్ర వ్యాపారులు

చార్మినార్, జనవరి 30 ప్రభాతవార్త : పాతబస్తీ రికాబ్‌గంజ్‌లోని ది హైదరాబాద్ కట్ పీస్ క్లాథ్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో కంటి వెలుగు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పిఓహెచ్ డాక్టర్ మల్లీశ్వరీ మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారు తప్ప కుండ కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. రికాబ్‌గంజ్‌లోని పలు వస్త్రాలమార్కెట్‌లలో పని చేస్తున్న వందలాది మంది కార్మికులు సోమవారం కంటి పరీక్షలు చేయించుకున్నారు.వారికి వైద్యులు కళ్ల అద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ది హైదరా బాద్ కట్ పీస్ క్లాథ్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతిని ధులు సుభాష్ కుమార్ అగర్వాల్,అజయ్ అగర్వాల్, ఎం.సునీల్ కుమార్, రవీందర్ అగర్వాల్, శేషు అగర్వాల్, టి.సునీల్‌కుమార్, ధీరజ్,ఫకీర్‌చంద్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : హోంమంత్రి

హోంశాఖ మంత్రి మహమూద్ అలీ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి మాజీ నాయకులు గడ్డం సత్యనారాయణ

చార్మినార్,జనవరి 30 ప్రభాతవార్త : బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. చార్మినార్ నియోజకవర్గానికి చెందిన బిజెపిమాజీ నాయకులు గడ్డం సత్యనారాయణ తన అనుచరులతో కలిసి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ ఆధ్వర్ యంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం వివిధ రకాల పథకాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నదని తెలిపారు.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్,మలక్‌పేట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి ఆజం అలీ,మొగల్‌పుర డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రాధాక్రిష్ణా ,జివిఎస్ రాంప్రసాద్,నరేష్ కుమార్ వాల్మీకి, ఎ.ఆశితోష్,రాజేంద్రకుమార్,సరేందర్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 71 లక్షలు మంజూరు

సుధీర్‌రెడ్డిని సత్కరిస్తున్న అరవింద్‌రెడ్డి, నాయకులు

వనస్థలిపురం, జనవరి 30 ప్రభాతవార్త: బి.ఎన్.రెడ్డి డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ క్రాంతి యువజన సంఘం ఆవరణలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 71 లక్షల రూపాయల నిధులను ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంజూరు చేసినందుకు యువజన సంఘం సభ్యులు సాహెబ్‌నగర్ గ్రామ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు కొంగర బిక్షపతి, నర్సింహ, రమేష్, పారందస్వామి తదితరులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి పూలబోకె అందించి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొంగర మానయ్య, పారంద నర్సింహ, కె.యాదగిరి, మల్లేష్, దర్శన్, కృష్ణ, జంగయ్య, కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

నిరుద్యోగ యవతకు సెట్విన్ ఆశాదీపం

ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్

కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్,సెట్విన్ సంస్థ ఎండి కె.వేణుగోపాల్‌రావు

చార్మినార్,జనవరి 30 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ నిరుద్యోగ యువతీ యువకులకు ఆశా దీపమని చార్మినార్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముంతాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు.పాతబస్తీ కిల్వత్‌లోని ఉర్దూ మస్కాన్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మోతీగల్లీ సెట్విన్ సంస్థలో వివిధ కోర్సులలో శిక్షణ పొందిన యువతీ యువకులకు సర్టిఫికెట్ల ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సెట్విన్ సంస్థ అభివృద్ధి కో సం అన్నివిధాల కృషి చేస్తానని తెలిపారు. సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణు గోపాల రావు మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలతో పాటు జాబ్ మేళాల ద్వారా తోడ్పాటు అందిస్తున్నామని తెలిపా రు. సెట్విన్ ఏఒ పి. ఓం ప్రకాష్, మేనేజర్ మొయిజ్, సూపరింటెండెంట్ పిబి ఎస్ ప్రసాద్, మోతీగల్లీ శిక్షణ కేంద్రం ఇంఛార్జి వెంకటేశ్వర్లు, ఎంఐఎం నాయకులు సాహిల్ అక్బర్‌లు పాల్గొన్నారు.

కె అంకిత
తల్లిదండ్రులు : మమత, రవి
కవాడిగూడ

నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : పద్మారావు గౌడ్

అడ్డగుట్ట కమ్యూటీ హాల్‌స్లాబ్ పనులను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

అడ్డగుట్ట, జనవరి 30 ప్రభాతవార్త: నాణ్యత ప్రమాణాలతో కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్ తెలిపారు. అడ్డగుట్ట లో 2.25 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మల్టీపర్‌పస్‌ఫంక్షన్ హా ల్ పనులను సోమవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా స్లాబ్ నిర్మాణం పనులను అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్‌లతో కలిసి పనులను ప్రారంభించారు.

ఇంటింటికి వెళ్లి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన పద్మారావు గౌడ్..

అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న నిరు పేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.1లక్ష 116 మంజూరైన 18 చెక్కులను సోమవారం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ బస్తీలలో నివాసం ఉంటున్న లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు నక్క మధు, పి.శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, వడ్లూరి రవి, జిహెచ్ఎంసి ఏఈ, వేణు పాల్గొన్నారు.

ఆది హిందూ భవన్ ప్రతిష్టను దెబ్బతీయరాదు

సైఫాబాద్, జనవరి 30 ప్రభాతవార్త: చారిత్రాత్మకమైన ఆది హిందూ భవన్ ప్రతిష్టను దెబ్బతీయడానికి మాల సంఘాల నాయకులు ప్రయత్నించరాదని ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ప్రకటించింది. ఈ భవనంలో వివాహ పరిచయ వేదికను నిర్వ హించుకునేందుకు అనుమతి వచ్చిందని మాల సంఘాల నాయకు లు అవాస్తమైన ప్రకటనలు చేస్తున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని సర్వీస్ లీగ్ ప్రధాన కార్యదర్శి ఎం.అజయ్‌గౌతమ్ సోమవారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ జన వైతాళికుడు భాగ్యరెడ్డివర్మ స్థాపించిన ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ఆధ్వర్యంలో ఆది హిందూ భవన్‌లో నిర్వహిస్తున్న 'భాగ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల' ఆవరణలో విద్యా సంబంధమైన కార్యక్రమాలకు మాత్రమే అనుమతించాలని లీగ్ నియమ నిబంధనలు పేర్కొం టున్నాయని ఈ నిబంధనలను తు.చ. తప్పకుండా అనుసరిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి: ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట, జనవరి 30 ప్రభాతవార్త: వినియోగదారులకు మెరు ్గైన సేవలు అందించాలని ఎమ్మెల్యే అమ్మద్ బలాల పేర్కొన్నారు ముసారాంబాగ్‌లోని జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరుకాగా నిర్వాహకులు ఆయనకు పుష్పగు చ్ఛాలు అందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, జిన్నారం విటల్‌రెడ్డి, నిర్వాహకులు జే.శ్రీనివాస్, గణేష్ రామ్, యోగేష్, బొక్క మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల జీవితాల్లో కొత్త వెలుగులు

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కమల్‌నారాయణ, జి.జి.వైఎఫ్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అఫ్జల్‌గంజ్, జనవరి 30 ప్రభాతవార్త: నారాయణ సేవా సంస్థాన్ అందిస్తున్న సేవలు దివ్యాంగుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని సంఘ సేవకులు కమల్‌నారాయణ, గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ బి.ఆర్.ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్‌లు పేర్కొన్నారు. ఇసామియా బజార్‌లోని గల లీలావతి భవన్‌లోని నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో దివ్యాంగులతోపాటు యువత,మహిళలకు వృత్తి విద్యా, కోర్సుల్లో శిక్షణ కోసం ఏర్పాటు చేసిన ఆధునిక సేవా కేంద్రాన్ని సంస్థాన్ కేంద్ర అధ్యక్షులు ప్రశాంత్‌అగర్వాల్, అల్కాఝావరి,గడ్డం గంగాధర్ ఫ

ఉత్తేజకరంగా ఉర్రూతలూగించిన జోష్2023 జాతీయ యువజనోత్సవం

యువజనోత్సవం జోష్ 2023లో ఒక దృశ్యం

నాంపల్లి, జనవరి 30 ప్రభాతవార్త : నానాటికీ అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రపంచంలో విద్యార్థులు తీవ్రమైన పోటీయుగంలో జీవిస్తున్నామన్న విషయాన్ని మరువరాదని, నంబర్‌వన్ స్థానానికి చేరుకోవడానికి అనుక్షణం పోరాడాలని, అధ్యాపకులు వారిని అందుకు తగువిధంగా సన్నద్ధం చేయాలని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ క్రిశాంక్ విన్నవించారు. యువ విద్యార్థులను వివిధరంగాల్లో ప్రోత్సహించడంలో, వారి ప్రతిభను మెరుగుపర్చడంలో, బాధ్యతాయుతమైన భావిభారతపౌరులుగా తీర్చిదిద్దడంలో సెయింట్ జోసెఫ్ కళాశాల పాత్ర ఎనలేనిదని, నాణ్యమైన విద్యాబోధనకు తారాణంగా ఇతర కళాశాలలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. మాస్ కమ్యూనికేషన్ లెక్చరర్‌గా ఈ కళాశాలలో పనిచేసిన రోజుల్ని గుర్తుచేసుకుంటూ విద్యార్థులు తమకు వచ్చిన అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని నొక్కివక్కాణించారు. జాతీయ యువజనోత్సవాన్ని పురస్కరించుకొని బషీర్‌బాగ్ సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రైజ్ విన్నింగ్ బ్యాండ్-అన్నీ దొమినిల అద్భుత వివిధ ఉత్తేజకర ప్రదర్శనలు రెండురోజులపాటు జోష్ 2023 శీర్షికన సాగే ఉత్సవాలు విద్యార్థులను ఉర్రూతలూగించాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.సుందర్‌రెడ్డి అధ్యక్షోపన్యాసంలో సదవకాశాలు చాలా అరుదుగా వస్తాయని, వచ్చిన వెంటనే అందిపుచ్చుకొని ఒడిసిపట్టుకొని ప్రయోజనం పొందాలని విద్యార్థులకు సూచించారు.

తెలుగుజాతికి ఆభరణం సంప్రదాయ కళలు

తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా

నాట్యగురువులను నంది పురస్కారాలతో సత్కరిస్తున్న దామోదర్‌గుప్తా, రమణారావు, లలితారావు, శ్యామల, శైలజ

రవీంద్రభారతి, జనవరి 30 ప్రభాతవార్త : భారత శాస్త్రీయ, సంప్రదాయ, జానపద కళలు తెలుగుజాతికి ఆభరణం లాంటివని, ఎంతో గుర్తింపును తెచ్చాయని, వాటిని కాపాడుకొంటూ పరిరక్షించుకోవడమే కాకుండా ముందుతరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా అన్నారు. ఉభయ నిర్వాహక సంస్థలు గత ఎన్నో ఏళ్లుగా ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల్లో కళాప్రదర్శనలు నిర్వహిస్తూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను, కళాకారులను ఇతోధికంగా ప్రోత్సహిస్తున్నాయని, సామాన్యుల దరికి చేరుస్తున్నాయని కళాసేవలను కొనియాడుతూ సంస్థల అధ్యక్షులు కె.వి.రమణాచారి, లయన్ లలితారావు, కళాకారులను ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోలేటి దామోదర్‌గుప్తా విశిష్ట అతిథులు శ్యామలదేవి, శైలజ, ప్రిన్సెస్ నైరా తదితరులతో కలిసి సామాజిక సేవకులు సత్యవేనిశర్మ, శ్వేత, నిర్మల, నృత్యగురువులు పద్మజ, కళ్యాణి, మాధురి, మైథిలి, శ్రీలక్ష్మి, శివజ్యోతి, వరలక్ష్మి, రేఖ, బద్రినాథ్, సమంతరావు, నవ్య, పద్మావతి, శైలజ తదితరులను సంక్రాంతి నంది పురస్కారాలతో ఘనంగా సత్కరించారు.

బడంగ్‌పేట్‌లో అధికారం చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాం: బిజెపి కార్పొరేటర్లు

సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్లు

సరూర్‌నగర్, జనవరి 30 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య ఆధిపత్య పోరు, లోపాయికారి ఒప్పందాల మూలంగా అభివృద్ధి కుంటుపడి ప్రజలకు అన్యాయం జరుగుతున్నందున కార్పొరేషన్‌లో అధికారం చేపట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని బిజెపి స్పష్టం చేసింది. సోమవారం నాదర్‌గుల్‌లో పార్టీకి చెందిన పది మంది కార్పొరేటర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కౌన్సిల్‌లో బిజెపి పక్ష నాయకుడు తోట శ్రీధర్‌రెడ్డిలు మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును తూర్పారబట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాసం పెట్టి తొలగించాల్సిందేనని అన్నారు. గత 8 నెలలుగా కార్పొరేషన్‌లో అభివృద్ధి జరగడం లేదని కనీసం తీర్మాణాలు ఆమోదింపజేయడంలో విఫలం చెందారని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, కార్పొరేటర్లు జెనిగె పద్మ అయిలయ్య యాదవ్, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, రామోజీ అమిత శ్రీశైలంచారి, బంగారు అనితారాణి ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కరిగిరి వెంకటేశ్వరస్వామి బ్రవ్హోత్సవాలు



శ్రీకరిగిరి వెంకటేశ్వరస్వామి రథోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి, సల్ల రాజిరెడ్డి తదితరులు

ఉప్పల్, జనవరి 30 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని సుప్రసిద్ధ శ్రీ కరిగిరి వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి గత వారం రోజులుగా జరిగిన బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా పంచలోహాల విగ్రహాల దాత సల్ల రాజిరెడ్డి దంపతులు కల్యాణోత్సవం, రథోత్సవం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు శ్రీమాన్ శ్రీనివాసాచార్యులు, ప్రధానాచార్యులు శ్రీమాన్ వెంకటేశ్వరాచార్యులు, రాఘవేంద్ర చార్యులు తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో ప్రతి రోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన రథసప్తమి వేడుకలకు ఉప్పల్ కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి దంపతులు, సల్ల రాజిరెడ్డి దంపతులు, పలువురు పార్టీల నేతలు పాల్గొని పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అంకురార్పణము, ధ్వజారోహణము, సాయంత్రం గరుడ సేవ, శుక్రవారం గజవాహన సేవ, సాయంత్రం అశ్వవాహన సేవ నిర్వహించారు. శనివారం ఉదయం సూర్య ప్రభాసేవ, శ్రీనివాస కల్యాణం, సాయంత్రం చంద్రప్రభాసేవ, ఆదివారం సుదర్శన హోమం, హనుమదవాహన సేవ, సాయంత్రం తిరువీధి దివ్య విమాన రథోత్సవం, సోమవారం ఉదయం పూర్ణహుతి, చక్రతీర్థం, సాయంత్రం పుష్పయాగం, శేషవాహన సేవ, శృంగార డోలోత్సవం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

యునానీ వైద్యానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం

యునానీ మెడిసిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో పాల్గొన్న మినిస్ట్రీ ఆఫ్ ఆయూష్ స్పెషల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్

యూసుఫ్‌గూడ, జనవరి 30, ప్రభా తవార్త : యునానీ వైద్యానికి అంతర్జా తీయ స్థాయిలో ప్రాచుర్యం లభించాలని కొత్త యునానీ స్టార్టప్‌లకు ఆయుష్ సహకారం ఉంటుందని మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ స్పెషల్ సెక్రటరీ ప్రమోద్‌కుమార్ అన్నారు. సోమవారం వెంగళరావు నగర్‌లోని సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ రీసర్చ్ యునానీ మెడిసిన్ ఆధ్వర్యంలో నేషనల్ సెమినార్ ఆన్ డిజైన్ ఇన్వెన్షన్ స్టార్టప్స్ యునానీ బెస్ట్ హెల్త్ కేర్‌పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రమోద్‌కుమార్ పతక్ మాట్లాడుతూ యునానీ వైద్యంలో స్టార్టప్‌లకు కొరకు సమావేశాన్ని నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నామని, వైద్యవిధానంలో యునానీతో సరికొత్త పద్ధతుల్లో వైద్యాన్ని ప్రజలకు తీసుకురావడానికి వైద్యులు కృషిచే యాలని, ప్రజలకు యునానీ ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. ప్రాచీన, సాంప్రదాయా యునానీ వైద్యం స్టార్టప్స్ ద్వారా మరింత ప్రాచుర్యం లభించాలని ఆయుష్, యునానీ అడ్వైజర్ డాక్టర్ ముక్తార్ అహ్మద్ అన్నారు. కార్యక్రమంలో యునానీ రెసెర్చ్ మెడిసిన్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ అసీమ్, అలీఖాన్, డిప్యూటి డైరెక్టర్ ఇన్‌చార్జ్ డాక్టర్ మింజారుద్దీన్, ప్రొఫెసర్ కమురుద్దీన్ పాల్గొన్నారు.

చట్టసభల్లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిందే

సమావేశంలో అభివాదం చేస్తున్న దాసు సురేష్, ఇంటిరాశోభన్ తదితరులు

హైదరాబాద్ జనవరి 30,ప్రభాతవార్త: రాజ్యాధికారం మాజన్మహక్కు అని చట్టసభల్లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చట్టసభల్లో బిసి రిజర్వేషన్లు సాధనకు చేపట్టనున్న ఛలో ఢిల్లీ సహ్నాహక రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. దీనికి ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు ఇందిరా శోభన్‌తోపాటు వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. ఈసందర్భంగా దాసు సురేష్ మాట్లాడుతూ మన దేశంలో అతర్లీనంగా ఉన్న బిసిల నాయకత్వాన్ని పెంపొందించినప్పుడే దేశ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమౌవుతుందని పేర్కొన్నారు. అమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు ఇందిరా శోభన్ మాట్లాడుతూ మన దేశ సంసతతి బిడ్డలు, అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో రాజ్యాంగపరంగా ఉన్నత పదవులు అనుభవించగలుగుతున్నా ,మనదేశంలో మాత్రం బిసిలు, అనగారినవర్గాల నాయత్వం అణచివేతకు గురవుతుండటం అత్యంత దయనీయం అన్నారు. రాత్రికి రాత్రే అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించగలిగిన ఈకార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు దొంత అనందం, చావర్తి కుమార్ గాడ్డే, ఊరుగొండ శివ, బూర్గులపల్లి కృష్ణయాదవ్, కూర విజయ్‌కుమార్, బొమ్మ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గీత జ్ఞానం ద్వారా అజ్ఞానాన్ని వీడాలి

భగవద్గీత గ్రంధాలను పంపిణీ చేస్తున్న సమితి సభ్యులు

హయత్‌నగర్, జనవరి 30 ప్రభాతవార్త: రథ సప్తమి, యోగివేమన జయంతిని పురస్కరించుకుని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామంలో సోమవారం త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక-ప్రబోధ సేవా సమితి హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఇందూ(హిందూ)ధర్మ ప్రచారం నిర్వహించారు. సమితి సభ్యులు ఇంటింటికీ తిరుగుతూ భగవద్గీత గ్రంధాలను పంపిణీ చేశారు. భగవద్గీత, అనుబంధ గ్రంధాలు చదవి స్వామివారి ప్రసంగాలు తెలుసుకుని జ్ఞానులుగా మారాల న్నారు. కార్యక్రమంలో సమితి సభ్యులు నరసింహచారి, ప్రవీ ణ్, మధుబాబు, కుమార్, చంద్రకళ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు

డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, జనవరి 30 ప్రభాతవార్త: అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డితో కలిసి తార్నాక డివిజన్‌లో ని ఆయా ప్రాంతాల్లో కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, చెక్కులను లబ్దిదారులకు ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో దళారుల ప్రమేయం ఉండదని మధ్యవర్తులను నమ్మి మోస పోవద్దని కోరారు. అన్ని సంక్షేమ పథకాలను ముమ్మరంగా చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా వారు రూ. 7లక్షల చెక్కులనులబ్ది దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామేశ్వర్‌గౌడ్, కిషోర్ గౌడ్, మంత్రి వినోద్, జింకల మల్లేష్, సునిల్ ముదిరాజ్, నాగు, స్మిత, గాయత్రి మంజుల, వనజ, మల్కరి పద్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

అసంపూర్తి అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయండి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అధికారులు

చార్మినార్,జనవరి 30 ప్రభాతవార్త : మైలార్‌దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని స్టేడియంలో జరుగుతున్న పనులు, కాటేదన్ ప్రధాన రహదారి,శాంతి నగర్‌లోని సీసీ రోడ్లు, సీవరేజ్ డ్రైన్స్ వర్క్‌ను రాజేంద్రనగర్ నియోజవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సోమవారం జలమండలి,జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ ఈఈ నరేందర్ గౌడ్,అసిస్టెంట్ ఇంజనీరు బల్వంత్ రెడ్డి,జలమండలి డిజిఎం అల్తాఫ్ జమీల్,డివిజన్ అధ్యక్షులు ప్రేమ్ గౌడ్, రాఘవేందర్ యాదవ్, ఎస్.వెంకటేష్, గట్టయ్యలు పాల్గొన్నారు.

నటి జమున సినీ పరిశ్రమకు లభించిన అరుదైన వజ్రం

చిక్కడపల్లి, జనవరి 30 ప్రభాతవార్త: నటి జమున సినీ పరిశ్రమకు లభించిన అరుదైన వజ్రమని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన ఇటీవల మరణించిన నటి జమునా రమణారావు సంతాప సభ జరిగింది. శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ జమున నటనలో హుందా తనం, సంప్రదాయ కట్టుబొట్టుతో నటీమణులకు గౌరవం తెచ్చారన్నారు.

భార్య ఆచూకి తెలపాలని పోలీసులకు భర్త ఫిర్యాదు

బేగంపేట జనవరి 30,ప్రభాతవార్త : తన భార్య కనిపించడం లేదని,ఆమె ఆచూకి తెలుసుకోవాలంటూ ఆమె భర్త బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఈ సంఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు.వివరాలిలా ఉన్నాయి.బేగంపేట రసూల్‌పురా జమ్మామసీద్ సమీపంలో బండారి భవానీ ప్రసాద్,పావని దంపతులు నివాసం ఉంటున్నారు.వీరికి 12-ఫిబ్రవరి 2014వ సంవత్సరంలో వివాహమైంది.వీరికి దీక్షిత్(9), రిషిత(7), పూర్విత్(3) తో పాటు రెండు నెలల కుమార్తె ఉన్నారు. వీరిద్దరి మధ్య కొద్దికాలం క్రితం తరచూ ఘర్షణలు జరుగుతున్నాయని, వీరిద్దరికి బేగంపేట మహిళా పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు. అయితే ఈ నెల 29వ తేదీన పావని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఆమె ఆచూకి తెలుసుకోవాలంటూ భవానీ ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సైప్రమోద్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బోర్డు కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి : అన్ని పార్టీల నేతలు

కంటోన్మెంట్,జనవరి 30 ప్రభాతవార్త: దేశంలో అతి పెద్ద కంటోన్మెంట్ బోర్డుగా పేరొందిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పుటకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కంటోన్మెంట్ బోర్డుకు చెందిన అల్ పార్టీ నేతలు సోమవారం బోర్డు నసిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కంటోన్మెంట్ ఎస్సీ నియోజకవర్గంలో 75 శాతం దళితులు నివాసం ఉంటున్న ప్రాంతంలో బోర్డు కార్యాలయం ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి నెలకొల్పుటకు అనుమతి ఇస్తే ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి రోజు నెలకొల్పుతామని ఆల్ పార్టీల నేతలు సిఈఓకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్ జె.రామకృష్ణ, వివిధ పార్టీల నాయకులు ముప్పిడి గోపాల్, డి.బి.దేవేందర్ (దేవుడు), పరశరామ్, బొట్టుప్రభాకర్, గౌరి శంకర్ యాదవ్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కాదు.. భయం పెరిగింది

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ధర్నాచౌక్, జనవరి 30, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుత్రులపై పేదలకు నమ్మకం పెరిగింది అని ఆరోగ్య శాఖామంత్రి హరీష్‌రావు చెప్పటం విడ్డూరంగా ఉందని, ప్రజలకు ప్రభుత్వ ఆసుత్రులపై నమ్మకం పెరగలేదని, భయం పెరిగిందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్య క్షులు పి.సాయిబాబా వ్యాఖ్యానించారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మలక్‌పేట్ ప్రభుత్వాసుపత్రిలో ఒకేరోజు ఇద్దరు బాలింతలు చనిపోయారని, ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు వికటించి నలుగురు మహిళలు మృతిచెందారని, పేట్ల బురుజు ఆసుపత్రిలో కాన్పుకు రెండు వేలు చొప్పున బలవంతంగా వసూలు చేస్తున్న విషయం మంత్రికే బాధితులు తెలిపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాల్‌రాజ్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, ఎన్.ప్రకాష్, సత్యనారాయణ, జోగిందర్‌సింగ్ పాల్గొన్నారు.

రూ. 2.26 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నాచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భేతిశుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, జనవరి 30 ప్రభాతవార్త: నాచారం డివిజన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ శాంతి సాయి జన్ శేఖర్‌తో కలిసి సుమారు రూ.2.26 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ. 10.20లక్షల వ్యయంతో రైతు బజార్‌లోకి భ్గస్తిదా పఖాన ఎక్స్‌టెన్షన్, రూ. కోటి ఇరవై లక్షల వ్యయంలో శాంతి గార్డెన్ వద్ద వర్షపు నీరు లీలువకుండా పైపులైన్ నిర్మాణానికి, ఇందిరానగర్‌లో రూ. 82లక్షలలో సీసీ రోడ్డు, రూ. 13.20లక్షలతో రాఘవేంద్రనగర్‌లో పోచమ్మ టెంపుల్ వద్ద రోడ్డు నిర్మాణం పనులకు వారు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో డా. ప్రకాష్, అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి, సాయిజన్ శేఖర్, ఇన్స్ పెక్టర్ కిరణ్‌కుమార్, అంజి, కట్టబుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, ఆదిలక్ష్మి, సుగుణాకర్ రావు, యాదగిరి, విఠల్ యాదవ్, రెబల్‌రాజు, రాజశేఖర్, కిట్టు, లడ్డు, శివ, దాసరి కర్ణ, మంగోల్, రవీందర్ పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా ఉత్సవాలు

కెజిఎన్ నగర్‌లో కాజా కరీబ్ నవాజ్ ఉర్సు వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, జనవరి 30, ప్రభాతవార్త : కుల మతాలకు అతీతంగా కెజిఎన్ నగర్‌లో నిర్వహించే కాజా కరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాలకు ప్రజలు పాల్గొనడం ఆనవాయితీగా వస్తుందని కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. మూడురోజుల పాటు నిర్వహించిన ఉర్సు ఉత్సవాలలో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులతో పాటు స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ పాల్గొని చాదర్ సమర్పించారు. ఈ వేడుకలకు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్‌మోయిన్ పటేల్, ఎమ్‌డి హుస్సేన్, ఆయిబ్‌ఖాన్, ఏక్బాల్, సయ్యద్‌నజీర్, ముస్తఫా, హాజీమ్‌ప్రేమ్‌జీ, వీరారెడ్డి, జ్ఞానేశ్వర్, యోగిరాజు స్వామి, లక్ష్మీ పాల్గొన్నారు.

కెసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

పార్టీలోకి రమేశ్‌యాదవ్‌ను ఆహ్వానిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు

చిక్కడపల్లి, జనవరి 30ప్రభాతవార్త: రామ్‌నగర్ డివిజన్‌లోని బాకారంలో బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ రావులపాటి మోజెస్ ఆధ్వర్యంలో రమేశ్‌యాదవ్ నాయకత్వంలో వందలాది మంది బిఆర్ఎస్ పార్టీలోచేరారు. సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ నేతలకు పార్టీ కండువా కప్పి, వారందరిని ఆహ్వానించిన అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠా జైసింహా, డివిజన్ నేతలు దామోదర్‌రెడ్డి, మనోజ్‌గౌడ్, మృనాల్‌గౌడ్, నవనీత్‌గౌడ్, నిక్సన్, శివామూదిరాజ్, కొండపల్లి మాధవ్, శ్యామ్‌సుందర్, మన్నె దామోదర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్‌లో మహాత్మాగాంధీ వర్ధంతి

ఎల్.బి.నగర్, జనవరి 30 ప్రభాతవార్త:గడ్డిఅన్నారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివేకానంద నగర్‌లో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి బిఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించారు.

తెలుగు, హిందీ సినీసంగీత విభావరి మధురం

చిక్కడపల్లి, జనవరి 30 ప్రభాతవార్త: బాలాజీ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఫౌండేషన్, గ్లోబల్ సర్వీసెస్ అధినేత, ప్రముఖ గాయకుడు టి.రామోజీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జాతిపితమహాత్మగాంధి, భారతరత్న లతా మంగేష్కర్‌కు నివాళులు అర్పిస్తూ తెలుగు, హిందీ సినీసంగీత విభావరి కార్యక్రమంలో జరిగింది. ఇదే కార్యక్రమంలో ఇటీవల మరణించిన సినీనటి జమునకు నివాళులు అర్పిస్తూ గాయకుడు రామోజీ, కనకతర్నం పాడిన జమున నటించిన చిత్రాలలోని ప్రతి పాట శ్రోతలను రసానందంలో ముంచెత్తాయి. విశిష్ట అతిథులుగా ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత, ప్రముఖ వీణావాద్య విద్వాంసురాలు డాక్టర్ ఏఎస్.మాధురి, ప్రముఖ సాహితీవేత్త సి.శశిబాల, విశ్రాంత బ్యాంక్ అధికారి కల్లూరి దక్షిణామూర్తి, గాయనీమల్లాది కనకరత్నం తదితరులు పాల్గొని గాయనీ గాయకులను సత్కరించారు. గాయనీ గాయకులు బి.చక్రపాణి, జి.వెంకటరావు, శ్యామసుందర్, సుబ్బిరెడ్డి, రమేశ్‌కుమార్, ఉదయ్‌భాస్కర్, రాఘవేం ద్రరావు, వేణుగోపాల్, అంజలీకృష్ణ, అద్భుతంగా గానం చేశారు.

CLASSIFIEDS

పాస్‌పోర్టు పోయినది

★ నేను, తాండ్లే ధనలక్ష్మి, నివాసం: ఇం.నెం. 6-138/బి, బాలసరస్వతి నగర్, ఓల్డ్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, ఆం.ప్ర. పాస్‌పోర్టు నెం. H 3677495 పోగొట్టుకొన్నాను. ఎవరికైనా దొరికిన పక్షంలో సెల్ నెం. 9291758563 కి తెలుపగలరు.

LOST

★ I, CH. NAGA SAI VENKATA RAMANA S/o. Ch.VVP Ranga Rao having Lost Link Document No. 9729/2005 Plot No.43 Sy No. 415 Chitkul, Patancheru while travelling from Goshamahal to Patancheru, if found pls inform **9490616660.**

CHANGE OF NAME

★ I, MUNAGALA VIJAYA, H.No. Plot No-66, Near Mantrala Cheruvu, Meerpet, Rangareddy, T.S, Changed My Name As MUNUGALA VIJA

నాగారం మహాత్మాగాంధీ వర్ధంతి

నాగారం జనవరి30,ప్రభాతవార్త :

మహాత్మా గాంధీ మార్గం,సిద్ధాంతాలను అనుసరణీయమని నాగారం మున్సిపల్ చైర్మన్ కొకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 17వ.వార్డు సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 75వ.వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి,అన్నం రాజు శ్రీనివాస్,కాలనీ అధ్యక్షుడు రఘు ప్రసాద్ ,సలహాదారులు రెడ్యా నాయక్,కోశాధికారి నాగరాజు,అసోసియేషన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది,వైద్య బృందం,కాలనీ వాసులు,పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళులు

ఘట్‌కేసర్ గ్రంథాలయ ఆవరణలో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జ ంగయ్యయాదవ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:

అహింసామార్గంతో దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మాగాంధీ అని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ గ్రంథాలయ ఆవరణలో సోమవారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ తో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. గాంధీ సత్యం, అహింసా అనే ఆయుధాలతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దేశానికి ఆంగ్లేయుల పాలన నుంచి విముక్తి కల్గించారని కొనియాడారు. 1948 జనవరి 30న డిల్లీలోని బిర్లా నివాసం వద్ద ప్రార్థన మందిరానికి వెళ్తుండగా నాథూరామ్ గాడ్సే కాల్చి చంపారని పేర్కొంటూ నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుపునూరి చంద్రశేఖర్‌గుప్త, జిల్లా నాయకులు ప్రమోద్‌గుప్త, చంద్రశేఖర్‌గుప్త, శ్రీధర్, విశ్వనాధం, శరత్, వెంకన్న, కృష్ణమూర్తి, శ్రావణ్, నగేశ్, సత్యనారాయణ, వెంకట్, నరేశ్, మమత, మేఘమాల, నవనీత, శ్రావణి, నవిత పాల్గొన్నారు.

ఘనంగా క్రీడాదినోత్సవం..విద్యార్థుల విన్యాసాలు

రోటర్‌డ్యామ్‌లో క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని రోటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగురవేసిన పడమటి అన్వితారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. రన్నింగ్‌రేస్, రిలేరేస్, సైకిల్‌రేస్, హాడల్స్‌రేస్, గెట్‌రడీటుద ఫ్కూల్ వంటి క్రీడలను నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆయా పోటీలలో ఉత్సాహంగా పాల్గొని విన్యాసాలను అబ్బురపరిచారు. విద్యార్థులు చేసిన స్కేటింగ్, రోప్ స్కిప్పింగ్ విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసి హలా-హుప్స్, కరాటే, డ్రిల్, డ్యాన్స్ వంటి ప్రదర్శనలు చూపరులను కట్టిపడేశాయి. అనంతరం వివిధ పోటీలో ప్రతిభ కనబరచి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో రోటర్‌డ్యామ్ స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి, డైరక్టర్ శ్వేతారెడ్డి, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి ఆర్థికసాయం

ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలో అనారోగ్యంతో మృతిచెందిన ముగ్గురు కుటుంబాలకు మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందించారు. చౌదరిగూడ అనుబంధ గ్రామానికి చెందిన ముంద యాదగిరి, సాదత్‌ఆలీగూడకు చెందిన జిలక్‌బేగం, వెంకటాద్రిటౌన్ షిప్‌పేజ్-1 కాలనీకి చెందిన వి.వసంతకుమార్‌లు ఇటీవల మృతిచెందారు. కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డికి చెందిన మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ద్వారా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున రూ.15,000ల ఆర్థికసాయాన్ని వారి కుటుంబాలకు సర్పంచ్ బైరు రమాదేవి చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, మంద స్వామిదాస్, గ్రామబీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్, నాయకులు కుర్ర వేగానంద్‌గౌడ్, బైరు వినోద్‌గౌడ్, అల్లాడి వినయ్‌కుమార్, మల్లారెడ్డి ట్రస్టు సభ్యులు వేణుగోవిందుడు పాల్గొన్నారు.

కొల్తూర్ ఉపసర్పంచుగా మంద లావణ్యరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

శామీర్‌పేట, జనవరి 30, ప్రభాతవార్త

కొల్తూర్ గ్రామ ఉపసర్పంచుగా మంద లావణ్యఅంజిరెడ్డి ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉససర్పంచు ఎన్నిక సందర్భంగ ప్రత్యేక సమావేశంను ఆయన నిర్వహించారు. ఉపసర్పంచు పదవి ఖాళీగ ఉండటంతో ఎన్నిక నిర్వహించటం జరిగింది. డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఉపసర్పంచు ఎన్నిక జరిగింది. గతంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచుగా పి.జైపాల్‌రెడ్డి ఉండగ అవిశ్వాసం తీర్మాణం పెట్టటం జరిగింది. అయితే 12మంది వార్డుసభ్యులలో 7మం ది మెజార్టీ వార్డు సభ్యులు ఉపసర్పంచు ఎన్నికకు హాజరయ్యారు. ఉపసర్పంచు పదవికి మంద లావణ్యఅంజిరెడ్డి (6వవార్డు) ఒకటే నామినేషన్ రావటంతో 7మంది వార్డుసభ్యుల మద్దతు పలకటంతో హాజరైన వారు మంద లావణ్యఅంజిరెడ్డికి చేతులు ఎత్తతటంతో ఉపసర్పంచుగా ఆమె ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. ఉసర్పంచుగా మంద లావణ్యఅంజిరెడ్డి అధికారికంగ ఎన్నికైనట్లు ప్రకటించి అధికారిక ఎన్నిక పత్రాన్ని డిటి రాజిరెడ్డి ఆమెకు అందజేశారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, కార్యదర్శి శ్వేత, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

.కొల్తూర్ గ్రామపంచాయతీలో ఉపసర్పంచు ఎన్నిక తరువాత నూతన ఉపసర్పంచుగా ఎన్నికైన మందలావణ్యఅంజిరెడ్డికి అధికారికంగ ధృవపత్రం అందజేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, పాల్గొన్న ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, కార్యదర్శి

జవాబుదారీతనం బాధ్యతగా గుర్తించాలి

జెడ్పిచైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి

కందుకూరు, జనవరి 30, ప్రభాతవార్త:

ప్రజాహితం కోసం ప్రజాప్రతినిధుల నుండి వచ్చే ప్రతి వినతికి అధికారులు జవాబుదారిగా నిలవాలని అది బాధ్యతగా గుర్తించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డా తీగల అనితాహరినాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కందుకూరు మండలంలో ఎంపిపి మంద జ్యోతి పాండు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు... ప్రతి మూడు నెలలకు ఒక సారి జరిగే ఈ మండల సర్వసభ్య సమావేశాలలో మండలంలో గ్రామాల వారిగా నెలకొన్న సమస్యలు ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పైన సమీక్షించుకోవలసిన అవసరం ఉంటుందన్నారు. ఈ సమయంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తే అంశాలపైన దృష్టి పెట్టాలని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గత సమావేశాలలో ఏయే సమస్యలు సభదృష్టికి వచ్చాయి వాటి ప్రగతి నివేదికలను మళ్లి సమావేశాలు జరిగిన సమయంలో సభ ముందు ఉంచాలన్నారు. దానికోసం పెన్నుపెట్టి ప్రత్యేక డైరీ ఏర్పాటు చేసుకుని శాఖల వారిగా అధికారులు నోటేచేసుకుని సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని జవాబుదారిగా నిలవాలన్నారు. ఎవరి బాధ్యతలు వారు నిర్వర్తిస్తే ప్రజాసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలలో అవగాహన పెంచాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పైన గ్రామాల వారిగా ఉండే సమస్యలను గుర్తించి వాటికి సంబందించిన నివేదికలు అక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని వచ్చే బర్జెట్ నాటికి వాటిని పాలకులముందకు తీసుకోని వచ్చేలా చూడాలని సూచించారు. సమావేశాలకు సంబందిత శాఖల ముఖ్య అధికారులు తప్పని సరిగా రావాలని సమావేశాలకు వచ్చే అధికారులు కొత్తగా వచ్చాం సమస్యపైన అవగాహన లేదని తప్పించుకోరాదన్నారు. కొత్తగా వచ్చినవారు ఎక్కువ శ్రమ చేయాలని సూచించారు. సమావేశాల పట్ల నమ్మకం కల్పించేలా అధికారులు బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సజావుగా సకాలంలో ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు జరిగిన అంశాలవారి చర్చలో ఎక్సైజ్ శాఖ పద్దుపైన జరిగిన చర్చ సందర్భంగా గ్రామాల వారిగా బెల్టు శాపులు పెరిగి పోతున్నాయని ప్రజలు తీవ్రగా నష్టపోతున్నారని కుటుంబ సమస్యలు పెరిగిపోతున్నాయని సంబంధిత శాఖ అధికారులే బెల్టు శాపులను ప్రోత్సహిస్తున్నారని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని అది చాలదన్నట్లు ప్రజాప్రతినిధులు ఫిర్యాదు చేస్తున్నారని బెల్టు శాపులవారిని ప్రజా ప్రతినిదులపైకి పురమాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేవారు. దానికి సంబందించి సబాద్యక్షులు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై వారం రోజులలోగా మండల వ్యాప్తంగా ఉన్న బెల్టు శాపులను నిర్మూలించేలా చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ సభాముకంగా తెలిజయేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ పద్దుపైన చరిగిన చర్చ సందర్భంగా గ్రామాలలో నిర్మించిన స్మశాన వాటికల వద్ద విద్యుత్ సౌకర్యం కల్పించాలని అదేవిదంగా నీటివసతి ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. విది నిర్వహనలో నిర్లక్ష్యం వహిస్తున్న జైత్వారం రేషన్ డీలర్‌పైన చర్యలు తీసుకోవాలని స్తానిక సర్పంచ్ సబాముకంగా పిర్యాదు చేశారు. గ్రామాలకు సకాంలంలో బస్సులు రాక పొవడం వలన అయా ప్రాంతాలకు చదువుకోవడానికి వెల్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటు న్నారని సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. అరోగ్య శాఖ వారు నిర్లక్ష్యం విడనాడాలని సబ్యులు సూచించారు. రెవెన్యూ సంబందించి ఎదురవుతున్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని పెద్దసర్వేనెంబర్‌లలో కొంత బాగంన సమస్యఉంటే అసమస్య అనెంబరుకంతటికి మాపుతున్నారని ఎవరి బాగం వారికి ఉంటుందని సమస్యలు ఎవరికివారిగానే గుర్తించాలనిసభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎఎంసి చెర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసి ఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపిడిఓ వెంకట్రాములు, అయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

కందుకూరు మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జెడ్పిచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

మా సారును బదిలీ చేయొద్దంటూ పాఠశాల ముందు విద్యార్థుల దర్నా

పూడూరు, జనవరి 30, ప్రభాతవార్త :

మా సారు మాకేకావాలి.మా సారును బదిలీ చేయొద్దంటూ సోమవారం పాఠశాలముందు విద్యార్థులు దర్నా చేసిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే పూడూరు మండలం పరిధిలోని మేడిపల్లి కలాన్ గ్రామంలో గత 12 సంవత్సరాలుగా ఖాజామోయినోద్దీన్ అనే ఉపాధ్యాయుడు ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రాధానోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు.తాను విధుల్లో చేరిననాటి నుండి విద్యార్థుల యొక్క మనస్తత్వాలకు అనుగుణంగా, తోటి ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యాబోధనలు చేయిస్తూ విద్యార్థులతోపాటు గ్రామస్తుల మనస్సును దోచుకున్నాడు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ఖాజామోయినోద్దీన్ వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లనున్నట్లు తెలుసుకున్న పాఠశాల విద్యార్థులు మాసారును బదిలీ చేయొద్దని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ గ్రామంలో ర్యాలీ తీసిన అనంతరం పాఠశాల మేయిన్ గేట్‌వద్ద దర్నాకు దిగారు.గ్రామ పెద్దలు అక్కడికి చేరుకొని ఎంత నచ్చచెప్పినా విద్యార్థులు వినకపోవడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని హామీ ఇవ్వగా మధ్యాహ్నం దర్నాను విరమించారు.ఇదిలా ఉండగా ఈ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి వరకు ఉండగా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా

పూడూరు మండలం మేడివల్లి కలాన్ ప్రాథమిక పాఠశాలముందు దర్నా చేస్తున్న విద్యార్థులు

చదువులు కొనసాగించేందుకు కృషిచేస్తున్న ఇక్కడి ప్రధానోపాధ్యాయుడిని బదిలీ చేయొద్దని కోరుతూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి,పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బి రవి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు టి నర్సింలు,వెంకట్‌రెడ్డి,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సెంటర్లను విడిచి మండల కార్యాలయానికి అంగన్‌వాడి టీచర్లు రాక

అంగన్‌వాడి టీచర్లతో మాట్లాడుతున్న తహసిల్దార్

-తాము పిలవలేదంటు తహసీల్దార్ చెప్పడంతో వెనుదిరిగిన అంగన్‌వాడి టీచర్లు

-సమాచారం లోపంతో కాలయాపన చేస్తున్న, పట్టించుకోని సంబంధిత అధికారులు

పెద్దేముల్, జనవరి 30, ప్రభాతవార్త:

పిల్లలకు విద్యాబుద్దులు నేర్పి సరియైన పౌష్టికాహారం ఇవ్వాలని ప్రభుత్వం లక్షలాది రూపాయిలను ఖర్చు చేస్తున్న సంబందిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా లక్ష్యం నీరుగారిపోతోంది. ఉదయం 10=00 గంటలకు తెరిచి సాయంత్రం 4=00 గంటలకు అంగన్‌వాడి సెంటర్లను మూయాలని నిబంధనలు ఉన్నా వాటిని పట్టించుకోకుండా అక్కడక్కడ మద్యాహ్నం 3=00 గంటలకే మూసివేసి వెళుతున్నారు. ఉదయం 10=00 గంటలకు అంగన్‌వాడి కేంద్రాలలో ఉండవలసిన టీచర్లు 11=00, 12=00 గంటలకు వస్తున్నారు. సోమవారం సుమారు 15 సెంటర్ల అంగన్‌వాటి టీచర్లు వారి సెంటర్లను విడిచి మండల కార్యాలయానికి వచ్చారు. మండల కార్యాలయానికి ఎందుకు వచ్చారని అడుగగా తహసిల్దార్‌కు తమ తమ గ్రామాల సమాచారం ఇవ్వాలని, అందుకు వచ్చామని చెప్పారు. తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డిని అడుగగా అంగన్‌వాడి టీచర్లకు తాము ఎటువంటి సమాచారం ఇవ్వలేదని,వారు ఎందుకు వచ్చారో తమకు తెలియదని అన్నారు. ఇలా సమాచార లోపం వల్ల అంగన్‌వాడి టీచర్లు వారి సెంటర్లను వదలి మండల కార్యాలయానికి వచ్చిన సంబందిత అధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే అంగన్‌వాడి సెంటర్లను ఇష్టానుసారంగా కొనసాగిస్తున్నారని పలువురు మండి పడుతున్నారు.

గ్రంధాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : చెర్మన్ రాజుగౌడ్

మాట్లాడుతున్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్

కొడంగల్,జనవరి 30ప్రభాతవార్త

విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు దోహదపడుతు సరస్వతి నిలయాలైన గ్రంధాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని జిల్లా గ్రంధాల సంస్థ చెర్మేన్ రాజుగౌడ్ అన్నారు.సోమవారం పట్టణంలోని సంతజారులో నూతనంగా నిర్మిస్తున్న కొడంగల్ గ్రంధాలయ భవనాన్ని సందర్శించి మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు,యువకులకు విద్యతో పాటు విజ్ఞానాన్ని అందించే గ్రంధాలయాల్లో అన్ని సౌకర్యాలు రూపకల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను మంజూరీ చేయడం జరుగుతుందన్నారు.కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని గ్రంధాలయ భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడంతో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకారంతో రూ.50లక్షల వ్యయంతో కొడంగల్ గ్రంధాలయం నూతన హంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.నూతన గ్రంధాలయ భవనం ప్రారంభోత్సవ అనంతరం గ్రంధాలయానికి వచ్చే విద్యార్థులు,యువకులు,మహిళలు,పాఠకులకు ప్రస్తుతం అన్ని సౌకర్యాలతో కూడిన భవనం ఉందని,అలాగే నూతన భవనాని కి తగ్గట్లుగానే గ్రంధాలయానికి విచ్చేసే పాఠకులకు ఉపయోగకరంగా ఉండే విధంగా పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. గ్రంధాలయ భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని,త్వరలోనే ప్రారంబోత్సవానికి ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,సర్పంచ్ సయ్యద్ అంజద్,కాంట్రాక్టర్ అబ్బు తదితరులు పాల్గొన్నారు.

దర్గాను దర్శించిన ఎమ్మెల్యే

-నేడు తుంకిమెట్లలో మన ఊరు..మన ఎమ్మెల్యే

బొంరాస్‌పేట్,జనవరి30,ప్రభాతవార్త ఃి

బొంరాస్‌పేట్ మండలం మద్దిమడుగుతాండలోని దర్గాను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.చందులాల్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యాదగిరి,విష్ణువర్ధన్‌రెడ్డి,మాధుసుదన్‌యాదవ్,వైస్ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ దక్యనాయక్,నేహ్రూనాయక్,రమేష్,రాజు,బాబ్యనాయక్ పాల్గొన్నారు.

-తుంకిమెట్ల గ్రామంలో నేడు మన ఊరు..మన ఎమ్మెల్యే కార్యక్రమం ఃి

ఎమ్మేల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో మన ఊరు..మన ఎమ్మేల్యే కార్యక్రమంలోభాగంగా మంగళవారం నాడు పర్యటన ఉంటుందని,ముదిరాజ్ భవనంకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గోంటారని ఎమ్మేల్యే వ్యక్తిగత సహయకులు శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు,జడ్‌పిటీసి,ఎంపిపి,ఎంపిటీసిలు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,డైరెక్టర్లు, రైతుబంధు అధ్యక్షులు,సర్పంచ్‌లు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని అయన కోరారు.



పూజలో పాల్గోన్న ఎమ్మేల్యే పట్నం నరేందర్‌రెడ్డి.

యువకులు క్రీడలు ఆడితే క్రమశిక్షణ అలవర్చుకుంటారు

మొయినాబాద్ సిఐ డి.కె.లక్ష్మిరెడ్డి

మొయినాబాద్, జనవరి 30,ప్రభాతవార్త :

యువకులు క్రీడలు ఆడితే క్రమశిక్షణ అలవర్చుకుంటారని మొయినాబాద్ మండల సిఐ డి.కె.లక్ష్మిరెడ్డి, అన్నారు. ఆదివారం మండలంలోని సురంగల్ గ్రామంలో నిర్వహించినటువంటి, ప్రిమియర్‌లీగ్, క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు, సురంగల్ గ్రామంలో బ్యాగరి బాబయ్య, వారి కోడుకు యాదయ్యల గారి జ్ఞాపకార్థంతో తెలంగాణ ఆగ్రో రైతు సేవాకేంద్రం ఆధ్వర్యంలో క్రీకెట్ ప్రీమియర్‌లీగ్ టోర్నమెంట్‌ను నిర్వహించారు, ఈ టోర్నమెంట్‌కు మొత్తం గ్రామం నుండి 8 జట్టులు పాల్గొన్నాయి, ఇందులో నుండి ఫైనల్‌కు ఈగల్ టీమ్, ఆర్.కె టీమ్‌లు ఫైనల్‌లో తలబడ్డాయి, ఇరుజట్టులు హోరాహోరిగా గెలుపుకోసం పోటీపడ్డాయి, ఫైనల్ విన్నర్‌గా ఈగల్ టీమ్ గెలుపోంది, షీల్డ్ అందుకోని 5 వలే రూపాయల నగదు బహూమతి కైవసం చేసుకుంది, ఆర్.కె టీమ్ రెండో స్థానంలో నిలుచి, రన్నరప్ షీల్డ్ మరియు 3 వేల రూపాయల నగదు బహుమతిని అందుకుంది, 3వ స్థానంలో రైసర్స్ జట్టు నిలిచి 2వేల నగదు దక్కించుకుంది. సిఐ లక్ష్మిరెడ్డి ఆయా టీమ్‌లకు బహుమతులు ఆయన చేతుల మీదుగా అందజేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితంలో యవన దశ ఎంతో ప్రాముఖ్యమైనదని, దాన్ని సద్వినియోగం చేసుకుంటే మీ జీవితాలకు మీరు తానీషలుగా ఉంటారని, అన్నారు, నేటి సమాజంలో యువతకు క్రమశిక్షణ ఎంతో అవసరమని ఏదైనా క్రమశిక్షనతో శిక్షణ చేస్తే జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని అన్నారు, మంచిగా శ్రద్ధగా చదువుకోని ఉన్నతులుగా ఎదిగినప్పుడు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటామని అన్నారు, గెలుపోందిన, టీమ్‌ను ప్రత్యేకంగా అభినందించి, ఆటల్లో గెలుపోటములు సహజమని, నిజమైన గెలుపు జీవితంలో మనం అనుకున్న లక్ష్యాలను చేరుకున్నవుడే మనకు దక్కుతుందని, యువత మత్తుకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ టోర్నమెంట్ ఏర్నాటుచేసిన తెలంగాణ ఆగ్రో రైతు సేవాకేంద్రం వారిని అభినందించారు, ఈ కార్యక్రమంలో నిర్వహకులు బి.వినోద్, గ్రామ యువకులు క్రీకెట్ ఆటగాలు గ్రామ పెద్దలు పాల్గోన్నారు.

అడుక్కుంటే హక్కులు రావు..కొట్లాడితేనే వస్తాయి

బొంరాస్‌పేట్,జనవరి30,ప్రభాతవార్త ఃి దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామం ఎల్లమ్మ తల్లి దేవాలయం అవరణలో సోమవారం నాడు ముదిరాజ్‌ల ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు.ఈ సమావేశంలో తాలుక అధ్యక్షులు నర్సిములు,దౌల్తాబాద్ జడ్‌పిటీసి మహిపాల్,ముదిరాజ్ కుటుంబసభ్యుల మధ్య కొడంగల్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా చెన్నంపల్లి అంజిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.ముదిరాజ్‌లు అందరూ ఒక్కతాటిపైకి వస్తే ఈ ప్రభుత్వం ముదిరాజ్‌ల డిమాండ్లను నెరవేరుస్తుందన్నారు.“అడుకుంటే హక్కులు రావు-కొట్లాడితేనే వస్తాయని“అన్నారు.ఈ కార్యక్రమంలో బొంరాస్‌పేట్ మండల అధ్యక్షులు తిరుపతయ్య,దుద్యాల్ వెంకటయ్య,నేల్లి రాములు,బిసి సంఘం నాయకులు శివకుమార్,దేవస్థాన నిర్వహకులు వెంకటయ్య,తాలుక యువనాయకులు మడిగే శ్రీనివాస్,బాలరాజ్, బుగ్గప్ప,తదితరులు పాల్గోన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గోన్న ముదిరాజ్‌లు

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ అగస్త్య, డిఆర్ఓ, డిఎంఅండ్‌హెచ్ఓ, తదితరులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 30, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్‌అగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్, డిఎంఅండ్‌హెచ్ఓ శ్రీనివాస్, అటవీశాఖ అధికారి అశోక్‌లు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సోమవారం మధ్యాహ్నం నగరం నుంచి రాష్ట్ర మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతిరాథోడ్‌లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలు వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ దీనిలో పాల్గొన్నారు. పోడుభూములు,కంటి వెలుగు, మన ఊరు-మనబడి, ఫామ్ ఆయిల్, టీచర్ల బదిలీలు, జీఓ 58,59లపై పలు విషయాలపై వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు,సలహాలు ఇవ్వటం జరిగిందన్నారు.

అందరిని ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన దృశ్యం

శామీర్‌పేట, జనవరి 30, ప్రభాతవార్త

దేవరయాంజాల్‌లో జరిగిన సెయింట్ మెరీస్ వార్షికోత్సవంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమ